# ఇండియన్ జాగ్రఫీ

## భారతదేశం - ఉనికి - క్షేత్రీయ అమరిక

**1.** భారతదేశం ఏయే అక్షాంశాలు, రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది?

a) 68.7° ల ఉత్తర అక్షాంశం నుంచి 97.25° ల ఉత్తర అక్షాంశం వరకు

b) 8.4° ల ఉత్తర అక్షాంశం నుంచి 37.6° ల ఉత్తర అక్షాంశం వరకు

c) 68.7° ల తూర్పు రేఖాంశం నుంచి 97.25° ల తూర్పు రేఖాంశం వరకు

d) 8.4° ల తూర్పు రేఖాంశం నుంచి 37.6° తూర్పు రేఖాంశం వరకు

1) a, b, c, d 2) b, c 3) a, d 4) అన్నీ

**2.** ప్రపంచ భూ విస్తీర్ణంలో భారతదేశం ఎంత శాతం భూమిని కలిగి ఉంది?

1) 16.7 2) 24.2 3) 8.4 4) 2.4

**3.** భూ విస్తీర్ణపరంగా ప్రపంచంలో భారతదేశం ఎన్నో పెద్ద దేశం?

1) 6వ 2) 2వ 3) 7వ 4) 6వ

**4.** $23\frac{1^\circ}{2}$ ల ఉత్తర అక్షాంశమైన 'కర్కటరేఖ' భారతదేశంలోని ఎన్ని రాష్ట్రాల మీదుగా వెళ్తుంది?

1) ఏడు 2) ఎనిమిది 3) తొమ్మిది 4) ఆరు

**5.** భారతదేశ దక్షిణ సరిహద్దు ప్రాంతం ఏది?

1) కన్యాకుమారి 2) రాణ్ ఆఫ్ కచ్

3) పాక్ జలసంధి 4) ఇందిరాపాయింట్

**6.** భారతదేశ తూర్పు – పశ్చిమ సరిహద్దుల మధ్య దూరం?

1) 3,214 కి.మీ. 2) 6,100 కి.మీ. 3) 2933 కి.మీ. 4) 7,516 కి.మీ.

**7.** కిందివాటిలో భారతదేశ తూర్పు సరిహద్దు ఏది?

1) పూర్వాంచల్ పర్వతాల్లోని ద్వీపూ కనుమ 2) మేఘాలయలోని ఖాసీకొండల ప్రాంతం

3) అరుణాచల్‌ప్రదేశ్‌లోని బ్రహ్మపుత్ర నదీ ప్రాంతం 4) అసోంలోని తూర్పు సరిహద్దు

**8.** భారతదేశ దక్షిణ సరిహద్దు ఏది?

1) రాజస్థాన్ రాష్ట్రంలోని థార్ ఎడారి ప్రాంతం 2) గుజరాత్‌లోని రాణ్ ఆఫ్ కచ్ ప్రాంతం

3) జమ్మూ, కశ్మీర్ రాష్ట్రంలోని కార్గిల్ ప్రాంతం 4) పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ ప్రాంతం

**9.** భారతదేశ ఉత్తర – దక్షిణ సరిహద్దుల మధ్య దూరం ఎంత?

1) 3,214 కి.మీ. 2) 7,516 కి.మీ. 3) 6,100 కి.మీ. 4) 2,933 కి.మీ.

**10.** భారతదేశ ఉత్తర సరిహద్దు ఏది?

1) కిలిక్‌ధావన్ కనుమలోని ఇందిరాకోల్ 2) గౌర్‌మాతా కనుమ

3) కిబుటూ కనుమ 4) అన్నీ

**11.** భారతదేశ ప్రామాణిక రేఖాంశమైన $82\frac{1^\circ}{2}$ తూర్పు రేఖాంశం దేశంలో ఉత్తర – దక్షిణాలుగా ఎన్ని రాష్ట్రాల మీదుగా వెళ్తుంది?

1) తొమ్మిది 2) ఏడు 3) అయిదు 4) మూడు



www.eenadupratibha.net
www.eenadupratibha.net

**12.** భారత ప్రామాణిక కాలం, ప్రపంచ ప్రామాణిక కాలానికి ఎంత వ్యత్యాసంతో ఉంటుంది?

1) $2\frac{1}{2}$ గంటలు ముందు
2) $5\frac{1}{2}$ గంటలు ముందు
3) $2\frac{1}{2}$ గంటలు ఆలస్యంగా
4) $5\frac{1}{2}$ గంటలు ఆలస్యంగా

**13.** కిందివాటిలో ఏ ప్రాంతానికి సమీపంగా ప్రామాణిక రేఖాంశం వెళ్తోంది?

1) రాజమండ్రి 2) యానాం 3) అమరావతి 4) విజయవాడ

**14.** దేశంలో విస్తరించి ఉన్న తీరరేఖ పొడవు ఎంత?

1) 6,100 కి.మీ. 2) 15,200 కి.మీ. 3) 7,516 కి.మీ. 4) 3,214 కి.మీ.

**15.** దేశంలో తీరరేఖను కలిగి ఉన్న రాష్ట్రాలు ఎన్ని?

1) తొమ్మిది 2) అయిదు 3) ఏడు 4) ఎనిమిది

**16.** దేశంలో అత్యంత పొడవైన తీరరేఖను కలిగి ఉన్న రాష్ట్రం ఏది?

1) ఆంధ్రప్రదేశ్ 2) మహారాష్ట్ర 3) కర్ణాటక 4) గుజరాత్

**17.** తూర్పు తీరంలో అత్యంత పొడవైన తీరరేఖను కలిగి ఉన్న రాష్ట్రం ఏది?

1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు 3) ఒడిశా 4) పశ్చిమ్ బంగ

**18.** భారతదేశ ప్రాదేశిక జలాలు తీరప్రాంతం నుంచి ఎంత దూరం వరకు విస్తరించి ఉన్నాయి?

1) 200 నాటికల్ మైళ్లు
2) 20 నాటికల్ మైళ్లు
3) 12 నాటికల్ మైళ్లు
4) 216 నాటికల్ మైళ్లు

**19.** దేశంలో ఎన్ని రాష్ట్రాలు అంతర్జాతీయ భూ సరిహద్దును కలిగి ఉన్నాయి?

1) 5 2) 17 3) 9 4) 13

**20.** దేశంలోని అయిదు భూ పరివేష్టిత రాష్ట్రాల్లో కిందివాటిలో లేనిది ఏది?

1) ఛత్తీస్‌గఢ్ 2) బిహార్ 3) ఝార్ఖండ్ 4) తెలంగాణ

**21.** మలబార్ తీరం అని ఏ రాష్ట్ర తీరప్రాంతాన్ని పిలుస్తారు?

1) కర్ణాటక 2) కేరళ 3) గోవా 4) మహారాష్ట్ర

**22.** కోరమాండల్ తీరం అని ఏ తీరప్రాంతాన్ని పిలుస్తారు?

1) మహారాష్ట్ర 2) ఉత్తర కోస్తాంధ్ర 3) తమిళనాడు 4) పశ్చిమ్ బంగ

**23.** భారతదేశంతో ఉమ్మడి సరిహద్దును కలిగిన దేశాల సంఖ్య?

1) అయిదు 2) ఏడు 3) తొమ్మిది 4) పది

**24.** భారతదేశంతో అత్యంత పొడవైన ఉమ్మడి సరిహద్దు కలిగిన దేశం ఏది?

1) చైనా 2) బంగ్లాదేశ్ 3) పాకిస్థాన్ 4) ఆఫ్ఘనిస్థాన్

**25.** 'రాడ్‌క్లిఫ్ రేఖ' ఏయే దేశాల మధ్య ఉండే ఉమ్మడి సరిహద్దు రేఖ?

1) భారతదేశం – చైనా
2) భారతదేశం – బంగ్లాదేశ్
3) భారతదేశం – పాకిస్థాన్
4) భారతదేశం – భూటాన్

**26.** భారతదేశంతో కింది ఏ దేశం అతి తక్కువ ఉమ్మడి భూ – సరిహద్దును కలిగి ఉంది?

1) చైనా 2) భూటాన్ 3) ఆఫ్ఘనిస్థాన్ 4) మయన్మార్

**27.** 'మెక్‌మోహన్ రేఖ' భారతదేశానికి, చైనాకి సరిహద్దుగా ఏ ప్రాంతంలో ఉంది?

1) జమ్మూ – కశ్మీర్ 2) సిక్కిం 3) ఉత్తరాఖండ్ 4) అరుణాచల్‌ప్రదేశ్

**28.** వెల్లింగ్‌టన్ దీవి ఏ సరస్సులో ఉంది?

1) పులికాట్ సరస్సు 2) చిల్కా సరస్సు 3) వెంబనాడ్ సరస్సు 4) లూనార్ సరస్సు

**29.** పాంబన్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?

1) శ్రీలంక – భారతదేశం మధ్యలో 2) భారతదేశం – పాకిస్థాన్ మధ్యలో

3) చిల్కా సరస్సులో 4) ఏదీకాదు

**30.** అంజి దీవి ఏ తీరప్రాంతంలో ఉంది?

1) గోవా తీరం 2) మలబార్ తీరం 3) ఒడిశా తీరం 4) వంగ తీరం

**31.** ముంబయికి సమీపంలో అరేబియా సముద్రంలో విస్తరించి ఉన్న దీవి ఏది?

1) నార్కొండమ్ దీవి 2) న్యూమూర్ దీవి 3) సాల్‌సెట్టి దీవి 4) అండమాన్ దీవి

**32.** భారతదేశం – బంగ్లాదేశ్ దేశాల మధ్య వివాదానికి దారి తీసిన దీవులు ఏవి?

1) న్యూమూర్ దీవులు 2) బారన్ దీవులు 3) కోకో దీవులు 4) నికోబార్ దీవులు

**33.** అండమాన్ నికోబార్ దీవుల రాజధాని నగరమైన పోర్ట్‌బ్లెయిర్ ఏ దీవిలో ఉంది?

1) ఉత్తర అండమాన్ 2) మధ్య అండమాన్

3) దక్షిణ అండమాన్ 4) గ్రేట్ నికోబార్ దీవి

**34.** పియర్‌కుడ్ దీవి ఏ సరస్సులో ఉంది?

1) చిల్కా సరస్సు 2) పులికాట్ సరస్సు 3) వెంబనాడ్ సరస్సు 4) అష్టముడి సరస్సు

**35.** మహానది, బ్రహ్మణి నదీ ముఖద్వారంలో విస్తరించి ఉన్న ద్వీపం ఏది?

1) అబ్దుల్ కలాం ద్వీపం 2) కారన్ వాలీస్ ద్వీపం

3) నికోబార్ ద్వీపం 4) కాడియా బెట్ ద్వీపం

**36.** కిందివాటిలో ప్రవాళ బిత్తికలతో ఏర్పడిన దీవులు ఏవి?

1) బారన్ దీవులు 2) లక్ష్యదీవులు

3) నార్కొండమ్ దీవులు 4) న్యూమూర్ దీవులు

**37.** లక్ష్యదీవుల్లో అతిపెద్ద దీవి ఏది?

1) మినికాయ్ 2) కావరట్టి 3) సాల్‌సెట్టి 4) సువేళీ

**38.** దేశంలో ఎక్కువ రాష్ట్రాలతో ఉమ్మడి సరిహద్దు కలిగిన రాష్ట్రం ఏది?

1) మధ్యప్రదేశ్ 2) ఉత్తర్ ప్రదేశ్ 3) అసోం 4) మేఘాలయ

**39.** 10 డిగ్రీల ఛానల్ ఏయే దీవుల మధ్య ఉంది?

1) ఉత్తర అండమాన్ – దక్షిణ అండమాన్

2) దక్షిణ అండమాన్ – లిటిల్ అండమాన్

3) కార్ నికోబార్ – గ్రేట్ నికోబార్

4) లిటిల్ అండమాన్ – కార్ నికోబార్ దీవులు

**40.** 'డంకన్ పాస్' ఏయే దీవుల మధ్య ఉంది?

1) దక్షిణ అండమాన్ – లిటిల్ లండమాన్

2) లిటిల్ అండమాన్ – కార్‌నికోబార్ దీవులు

3) ఉత్తర అండమాన్ – మధ్య అండమాన్

4) ఏదీకాదు

**41.** 'సెయింట్ జార్జ్ ఛానల్' ఏయే దీవుల మధ్య ఉంది?

1) లిటిల్ నికోబార్ – కార్ నికోబార్

2) కార్ నికోబార్ – లిటిల్ అండమాన్

3) లిటిల్ నికోబార్ – గ్రేట్ నికోబార్

4) దక్షిణ అండమాన్ – మధ్య అండమాన్

**42.** భారతదేశ దక్షిణ సరిహద్దు 'ఇందిరా పాయింట్' ఏ అక్షాంశం వద్ద ఉంది?

1) 6.4° దక్షిణ అక్షాంశం  2) 6.4° ఉత్తర అక్షాంశం

3) 8.4° ఉత్తర అక్షాంశం  4) 8.4° దక్షిణ అక్షాంశం

**43.** కిందివాటిలో ముంబయికి సమీపంలో ఉన్న దీవులు?

1) ఎలిఫెంటా  2) బుచ్చర్స్  3) కరంజ  4) అన్నీ

**44.** అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్నిపర్వత ప్రక్రియ ద్వారా ఏర్పడిన దీవులు ఏవి?

1) బారన్ దీవులు  2) నార్కొండమ్ దీవులు

3) న్యూమూర్ దీవులు  4) బారన్ దీవులు, నార్కొండమ్ దీవులు

**45.** డ్యూరాండ్ రేఖ ఏయే దేశాల మధ్య సరిహద్దు రేఖగా ఉంది?

1) భారతదేశం – చైనా  2) భారతదేశం – నేపాల్

3) భారతదేశం – భూటాన్  4) భారతదేశం – ఆఫ్గనిస్థాన్

**46.** నేపాల్ దేశంతో ఉమ్మడి సరిహద్దు కలిగి ఉన్న రాష్ట్రాల సంఖ్య?

1) 3  2) 4  3) 5  4) 6

**47.** కింది ఏ రాష్ట్రంతో చైనా ఉమ్మడి సరిహద్దు కలిగి లేదు?

1) హిమాచల్‌ప్రదేశ్  2) ఉత్తరాఖండ్  3) సిక్కిం  4) పశ్చిమ్ బంగ

**48.** 9° ఛానల్ ఏయే దీవుల మధ్య ఉంది?

1) గ్రేట్ నికోబార్ – లిటిల్ నికోబార్  2) మినికాయ్ – సుహేళి

3) సుహేళి – కవరట్టి  4) కవరట్టి – సాల్‌సెట్టి

## జవాబులు

1-2; 2-4; 3-3; 4-2; 5-4; 6-3; 7-1; 8-2; 9-1; 10-1; 11-3; 12-2; 13-2; 14-3; 15-1; 16-4; 17-1; 18-3; 19-2; 20-2; 21-2; 22-3; 23-2; 24-2; 25-3; 26-3; 27-4; 28-3; 29-1; 30-1; 31-3; 32-1; 33-3; 34-1; 35-1; 36-2; 37-1; 38-2; 39-4; 40-1; 41-3; 42-2; 43-4; 44-4; 45-4; 46-3; 47-4; 48-3.

రచయిత: ఎస్.వి. నారాయణ



www.eenadupratibha.net